# Superbook®

## యాంకర్ నెట్వర్క్ బోధించుటకు చిట్కాలు మరియు వ్యూహాలు



# యాంకర్ నెట్వర్క్ బోధించుటకు చిట్కాలు మరియు వ్యూహాలు

ఈ చిన్న గైడ్ చిన్న బిడ్డలకు సమర్ధవంతంగా బోధించడంలో సహాయం చేయడానికి సిద్ధం చేయబడింది. మీరు సిద్ధపడటానికి సహాయపడే చిట్కాలు (టిప్స్ ను) అదేవిధంగా మీరు పాఠం చెప్పటానికి ఉపయోగపడే వ్యూహాలను కనుగొంటారు.

మీ అమూల్యమైన సమయము, తలాంతులు మరియు ప్రయాసమును బట్టి ధన్యవాదాలు.

మీరు ఒక మార్పును తీసుకురాగలరు

# ప్రార్ధనతో మరియు దేవుని వాక్యముతో ప్రారంభించండి.

మీరు ప్రతి ఒక్క పాఠము బోధించడానికి ముందు ప్రార్ధనలో కొద్ది సమయాన్ని దేవునితో సిద్ధపాటులో గడపండి. మీ విధ్యార్ధులు కొరకు వారి అవగాహన కొరకు ప్రార్ధించండి. దేవుడు మీకు వివేచన, జ్ఞానము అనుగ్రహించాలని ప్రార్ధించండి. మీరు ఎంత బాగా పాఠాన్ని అర్ధం చేసుకోగలిగితే అంత సమర్ధవంతమూగా బోధించగలుగుతారు. బైబిల్లో ఉన్న ప్రతీ భాగాన్ని జాగ్రత్తగా ముందుగానే చదవండి, దీని వలన బైబిల్ వాక్యం పట్ల మరియు మూల వాక్యం పట్ల చక్కటి అవగాహన కలిగి ఉంటారు.

## విషయ సూచిక


| | |
|---|---|
| పిల్లల రాక ముందు | 3 |
| పిల్లలకు బోధించుటకు చిట్కాలు | 4 |
| సమస్యలను పరిష్కరించే టెక్నాలజి యొక్క చిట్కాలు | 5 |
| టీచర్ కు కృతజ్ఞతలు | 6 |


ANCHOR
together we can achieve more


**Anchor Network Teaching Tips & Strategies (SUPB-TIPS), Anglicized Telugu**



Copyright © 2019

Superbook content © 2018 The Christian Broadcasting Network, Inc. Superbook® and the Superbook logo are registered trademarks of The Christian Broadcasting Network, Inc. All rights reserved.

Scripture is taken from the Holy Bible, New International Reader's Version®, NIrV® (Anglicised) Copyright © 1995, 1996, 1998, 2014 by Biblica, Inc.® Used by permission. All rights reserved worldwide.

# పిల్లలు రాకముందు

మీరు ఎంత ఎక్కువగా సిద్ధపడితే అంతే ఎక్కువగా పిల్లలతో అంత సమర్థవంతంగా, ఆహ్లాదకరంగా గడపగలుగుతారు. బాగా సిద్ధపడటం ద్వారా పిల్లలు మీకు ప్రత్యేకమైన వారని, వారితో మీరు పంచుకొనే విషయాలు ముఖ్యమైనవి. విలువైనవని తెలియజేస్తుంది. ముందుగానేగుర్తుంపెట్టుకోవలసిన కొన్ని విషయాలు.

- **ఈ అవుట్ రీచ్ అవకాశం కొరకు ప్రణాళిక సిద్ధంచేయండి.**

  మీరు పిల్లలను కలవాలనుకుంటున్న స్థలము ఎక్కడ, ఏ విధంగా అమర్చాలని అనుకొంటున్నారో ముందుగానే జాగ్రత్తగా పరిగణలోనికి తీసుకోండి మీరు తీసుకొనే స్థలము విశాలంగా, సౌకర్యంగా ఉండేటట్లు చూసుకోండి. ఎపిసోడ్, ఫిల్మ్ చూడడానికి కావలసిన వాటిని ముందుగానే సిద్ధం చేసుకోండి. స్క్రీన్ మీద లైన్ గాని డిమ్ గా గాని లేకుండా చూడండి, గ్లేర్ గా అనిపిస్తే లైట్లు ఆర్పి పరిశీలించండి.

- **పాఠానికి అవసరమైన మెటీరియల్ ను ముందుగానే సేకరించండి.**

  ప్రతి పాఠం పిల్లలకు ఒక అభ్యాసిక పాఠమును చూపించే అవకాశాన్ని ఇస్తుంది. బైబిల్ అంశాలను ఎంతో ఆసక్తికరంగా చూపించటానికి ఇది ఎంతో సమర్థవంతంగా ఉంటుంది. అయితే ఇది చేయాలంటే అనేక పనిముట్లు, వస్తువులు అవసరమై ఉన్నాయి. ముందుగానే మీకు కావవసిన వస్తువులను, మీ బైబిల్ ను, సేకరించటం కొరకు తగినంత సమయాన్ని వెచ్చించుట మరిచిపోవద్దు.

- **మీరు వాడబోయే టెక్నాలజి ముందుగానే పరీక్షించండి.**

  ఫిలింను, యానిమేట్ చేయబడిన ఎపిసోడ్లను ఎలా చూపించలనుకొంటున్నారో ముందుగానే నిర్ణంచుకోండి. ఇది మీ దగ్గర ఉన్న వనరుల మీద, ఎంతమంది పిల్లలు హాజరవుతారో దానిమీద ఆధారపడి ఉంటుంది. పెద్ద స్క్రీన్ ను ఉపయోగించటానికి ప్లాన్ చేసుకోండి. అది చక్కగా పనిచేసే విధంగా ముందుగానే పరీక్షించి చూసుకోండి. "play" మరియు "pause" చేయుటం ముందుగానే పరీక్షించండి. సరైన సౌండ్ కలిగి ఉండే విధంగా ముందుగానే నిర్ధారించుకోండి.

- **స్థలమును సిద్ధపరచండి.**

  మీరు పిల్లలను కలవాలనుకుంటున్న స్థలము ఎక్కడ, ఏ విధంగా అమర్చాలని అనుకొంటున్నారో ముందుగానే జాగ్రత్తగా పరిగణలోనికి తీసుకోండి మీరు తీసుకొనే స్థలము విశాలంగా, సౌకర్యంగా ఉండేటట్లు చూసుకోండి. ఎపిసోడ్, ఫిల్మ్ చూడడానికి కావలసిన వాటిని ముందుగానే సిద్ధం చేసుకోండి. స్క్రీన్ మీద లైన్ గాని డిమ్ గా గాని లేకుండా చూడండి, గ్లేర్ గా అనిపిస్తే లైట్లు ఆర్పి పరిశీలించండి.



- **పిల్లల జ్ఞానేంద్రియాలను పాఠంలో లీనమయ్యే విధంగా చేయుటకు వివిధ రకాల పద్ధతులు ఆలోచించండి.**

  దేవుడు మనకు ఇచ్చిన అనేక బహుమానాలలో మన ఇంద్రియాలు కొన్ని. ఆయన ఇచ్చు మరొక బహుమానం. మన చుట్టు ఉన్న అందమైన ప్రపంచం ఆనందించడానికి అవి మనకు సహాయ పడతాయి. ఒక సమయంలో మనం ఎన్ని ఎక్కువ ఇంద్రియాలను ఉపయోగిస్తే, అంత ఎక్కువ గుర్తుంచుకోగలగుతాము. పిల్లలతో మీరు గడిపే సమయాన్ని మరింత ప్రభావవంతంగా మరియు చిరస్మరణీయంగా మార్చడంలో సహాయపడటానికి ఈ సమాచారాన్ని ఉపయోగించండి. ఇవ్వబడిన ప్రదేశాన్ని అందంగా అలంకరించడం ద్వారా వారిని ఆశ్చర్యపరచండి. వారు లోపలకు వస్తుండగా క్రిస్మస్ పాటలు ఉండేటట్లు చూడండి. ఇవన్ని పిల్లలకు వారు ప్రత్యేకమైనవారు, అంగీకరింపబడిన వారు అనే భావాన్నికలిగిస్తాయి.

- **వారిని భవిష్యత్ పాఠముల కొరకు ఆహ్వానించటానికి ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోండి.**

  7 గంటల సుదీర్ఘ సెషన్స్ లో బోధించడిన పాఠాలు ఈ కరికులమ్ లో ఇమిడి ఉన్నాయి. అన్ని పాఠాలకు పిల్లలందరు హాజరు కాకపోవచ్చు, వారు ఆహ్వానించబడనట్లయితే హాజరు కారు. కనుక వారు వచ్చే విధంగా ప్రణాళిక చేసుకోండి. మరల తరువాత కూడా మిమ్ములను చూడాలనుకుంటున్నాను అనే ఒక సాధారణమైన మాట కూడా కావచ్చు.

- **కుటుంబాల యొక్క ప్రమేయం ఉండేటట్లు మార్గాలను అన్వేషించండి.**

  పిల్లలు ఏ విషయాలైతే నేర్చుకున్నారో ఆ విషయాల గురించి వారి తల్లిదండ్రులకు చెప్పే విధంగా ప్రోత్సహించే మార్గాలను ముందుగానే ఆలోచించండి. ఉదాహరణకు వారు నేర్చుకున్న బైబిల్ కథను తిరిగి చెప్పటం. పాఠంలోని ముఖ్య అంశాన్ని తీసుకొని వారి తల్లిదండ్రులకు, సహోదర, సహోదరీలకు నటించి చూపించవచ్చు. వారు పాల్గొన్న అభ్యాసిక పాఠమును గురించి పంచుకోవచ్చు.

# పిల్లలకు బోధించుటకు చిట్కాలు

- **యదార్థమైన శ్రద్ధను ఆసక్తిని చూపించటం.**
  మీ విధ్యార్థులతో చక్కటి సంబంధాన్ని ఏర్పరచుకోండి. వారి గురించి తెలుసుకొంటూ, వారితో వ్యక్తిగత పరిచయాన్ని పెంచుకున్నప్పుడు మీ సంబంధంలో మీరు పరస్పరం నమ్మకాన్ని గౌరవాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతారు. యేసు ప్రభువు ఏ విధంగా అయితే ప్రేమతో, గౌరవంతో యదార్థమైన శ్రద్ధతో ఇతరులకు బోధించారో అదే విధానాన్ని క్రైస్తవ ఉపాధ్యాయులు అనుకరించాలనే లక్ష్యం కలిగి ఉండాలి. స్నేహపూర్వకంగా, అందుబాటులో ఉండే విధంగా ప్రయస పడినట్లయితే, పిల్లలు అంగీకరింపబడిన వారుగా, భద్రత కలిగిన వారుగా భావిస్తారు. దీనిని మీరు కళ్ళలోకి నేరుగా చూడడం ద్వారా చిరునవ్వు కలిగి ఉండడం ద్వారా చూపించగలుగుతారు.

- **పిల్లలు అసక్తి చూపేవిధంగా వారిని ఆకర్షించడం, ఆసక్తిని నిలబెట్టటం.**
  పిల్లలు సహజంగానే తెలుసకోవాలనే ఆతృతను కలిగి ఉంటారు. బోధించేటప్పుడు మీరు దీనిని ఒక ప్రయోజనకార్యంగా (అడ్వాన్టేజ్) తీసుకోవాలి. ప్రశ్నలు అడగండి. విద్యార్థులు జవాబులు చెప్పుటానికి, వారు నేర్చున్న దానిని బిగ్గరగా పంచుకోవడానికి వారిని ఆహ్వానించండి. అవసరాన్ని బట్టి అవకాశం ఇవ్వండి. మీరు చెప్పబోయే పాఠం విషయమై మీరెంతో ఆసక్తిని కలిగి ఉన్నారని చూపిస్తూ వారికి కూడా ఆసక్తిని కలిగించండి. ఎంత ఎక్కువగా ఆలోచించి అందులో పాల్గొంటారో అంత అర్ధవంతంగా వారి వ్యక్తిగత జీవితాలలో ఆ పాఠాలు ఉంటాయి.

- **ఎప్పుడు ముందుకు కొనసాగించాలి లేదా, ఎప్పుడు ఎక్కువ సమయం గడపాలో తెలుసుకొని ఉండాలి.**
  పిల్లలందరు ప్రత్యేకమైనవారు కొంతమంది ఇతరులకన్నా బాగా విషయాలను అర్ధం చేసుకో గలుగుతారు. అవసరమైనప్పుడు విషయాలను నిదానించి, వివరించటానికి ఏ మాత్రం సంకోచించ వద్దు. అదే విధంగా చర్చకు అవసరమైన, పిల్లలు దీని వలన లాభము పొందుతారు అనుకున్నప్పుడు మీ సొంత ప్రశ్నలను ఆ చర్చకు జతచేయడానికి ఏ మాత్రం ఇబ్బంది పడవద్దు. గుర్తుంచుకోండి ఇవ్వబడిన అంశాలన్ని బోధించాలి అనేది లక్ష్యం కాదు, పిల్లలు దేవుని వాక్యాన్ని అర్ధం చేసుకోవడం, చివరికి క్రీస్తుతో వ్యక్తిగత సంబంధం కలిగి ఉండటం అనేది ప్రధాన లక్ష్యం.

- **పిల్లల ఏకాగ్రతను ఏ విధంగా ఆకర్షించాలో తెలుసుకోవటం**
  పిల్లలు ఎప్పుడైతే మాట్లాడతారో, చేస్తారో, పరిశోధిస్తారో అప్పుడు చురుకైన నేర్చుకునే ప్రక్రియ జరుగుతుంది. పిల్లలు నేర్చుకునే ఒక ఉత్తమమైన మార్గం ఇది. అయితే ఇది ఎంతో గొడవగొడవగా ఉంటుంది. మరల పిల్లలు యొక్క ఏకాగ్రతన మీ వైపు ఆకర్షించుకునేవిధంగా ఆలోచించుకోండి. మీ చేతులతో చెప్పట్లను విభిన్నరకాలుగా కొడుతూ పిల్లలను మీరు చేస్తున్నట్లు చేయమనండి. మీరు మృదువుగా గుసగుసలాడకండి. మీరు చెప్పేది అప్పటికే శ్రద్ధగా వింటున్న పిల్లలకు నెమ్మదిగా కృతజ్ఞతలు చెప్పండి. ఈ విధంగా నే పద్ధతలు ఉన్నాయి. అయితే మీకు అవసరమైన, ముందుగా అనుకొన్నవాటినే వాడండి.

# సాంకేతిక (టెక్నాలజి) సమస్యను పరిష్కరించటానికి చిట్కాలు

మీరు బోధిస్తున్నప్పుడు సూపర్‌బుక్ అని పిలువబడే యానిమేటెడ్ సిరీస్ నుండి ఫిలిమ్ ను కాని ఒక ఎపిసోడ్ ను కాని పంచుకోమని చెబుతారు. ఇది పిల్లలు దేవుని వాక్యమును ఆహ్లాదకరంగా నేర్చుకునే ఒక ఉత్సాహభరితమైన పద్ధతి. ఇయితే మనం అనుకున్న విధంగా కొన్నిసార్లు టెక్నాలజి పని చేయకపోవచ్చు, కరెంటు పోవచ్చు. బొమ్మ, వీడియో చక్కగా పనిచేయవచ్చుకాని సౌండ్ పోవచ్చు. కొన్నిసార్లు ఇంటర్ నెట్ కు కనెక్ట్ చేయడం కష్టం అవుతుంది. ఇటువంటివి జరిగినప్పుడు పాటించవలసిన కొన్ని చిట్కాలు, క్రింద ఆలోచనలు ఇవ్వబడ్డాయి.

- పిల్లలకు బైబిల్ భాగాలు బిగ్గరగా చదివి వినిపించండి. అంతే కాకుండా కథను చదువుతూ ఉన్నప్పుడు వారు అభినయించేటట్లు చేయండి.
- మీతో పాటు సహాయం కొరకు మరొక టీచర్ ఉన్నట్లయితే, మీరు పిల్లలకు ప్రాముఖ్యమైన విషయాలు ఇంకా కొన్ని చెప్పే సమయంలో, వచ్చిన సాంకేతిక సమస్య పరిష్కరించమని అడగండి.
- మరొక ఫోన్, కంప్యూటర్ లేదా ట్యాబ్ లెట్ (అందుబాటులో ఉన్నట్లయితే) ఎపిసోడ్ చూపించడానికి ఉపయోగించండి.
- ఏది ఏమైనప్పటికీ పిల్లలకు బోధించడానికి ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. కొన్నిసార్లు మనం ఊహించని విధంగా పరిస్థితులు ఉంటాయి. అయితే దేవుడు సహాయం చేస్తాడని నమ్మకం కలిగి ఉండాలి.

# టీచర్, మీకు కృతజ్ఞతలు

మీరు పిల్లలకు భోధిస్తున్నందుకు, మీ విలువైన సమయాన్ని బట్టి, హృదయాన్ని బట్టి, శక్తిని బట్టి, ఎంతో కృతజ్ఞతలు. మీ ప్రయాసను ప్రభువు చూస్తున్నాడని గుర్తుంచుకోండి. మీరు తాకే ప్రతి చిన్న బిడ్డ జీవితంలో మార్పును తీసుకువస్తున్నారని గుర్తుంచుకోండి. మీరు ముఖ్యమైన వారు అని తెలుసుకోండి.

ఒక టీచర్ గా, మీరు ఎంతో చేస్తున్నారు. పిల్లలకు బోధించే సమయం గడపడమే కాకుండా, ముందుగానే పాఠాలు సిద్ధపడటానికి (ముఖ్యంగా ఇక్కడ ఇవ్వబడిన మెటీరియల్ ను) చదవడానికి అద్భుతమైన మీ సామర్థ్యమును వినియోగిస్తున్నారు. అయితే మీరు ఖాలి కప్పులో నుండి పోయలేరు. ఈ కారణమును బట్టి మీ యెడల మీరు కూడా శ్రద్ధ కలిగి ఉండాలి. దీనిని చేయటానికి క్రింద కొన్ని ప్రత్యేకమైన సూచనలు ఇవ్వబడ్డాయి.

- **దేవునితో ఏంకాత సమయాన్ని గడపటానికి ప్రాముఖ్యతను ఇవ్వండి.**
  ప్రతీరోజు ఒకే సమయంలో దీనిని చేయటానికి ప్రణాళిక సిద్ధం చేసుకోండి. దినమంతా దేవునితో మాట్లాడటానికి ప్రార్ధన చేయటానికి మీకు గుర్తు చేసే విధంగా కొన్ని గుర్తులను పెట్టుకోండి.
- **మీకు అవసరమైనప్పుడల్లా సహాయమును, చేయూతను అడగండి.**
  మన జీవితాన్ని మనం ఒంటరిగా ఈదాలని దేవుడు ఎప్పుడు ఉద్దేశించలేదు. మీకు ఎప్పుడైనా సహాయపడే విధంగా ఉండే వాలంటీర్లను వెతకండి. సృజనాత్మకముగా ఉండండి. చాలా మంది సహాయపడటానికి ఇష్టపడరు ఎందుకంటే వారికి నైపుణ్యం లేదనుకుంటారు. ఇతరులలో ఉన్న నైపుణ్యాలను, తలాంతులను కొనుగొని వారిని ప్రోత్సహించండి. వాటిని వాడే విధంగా వారిని ఆహ్వానించండి.
- **ఈ శారీరిక ఆరోగ్యానికి మరియు విశ్రాంతికి ప్రాముఖ్యత ఇవ్వండి.**
  మీరు ఆరోగ్యంగా లేకుండా ఇతరులకు పరిచర్య చేయలేరు. ఇది గమనించి మీరు శ్రద్ధ తీసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారమును తీసుకోండి. మంచి విశ్రాంతి తీసుకోండి. అప్పుడప్పుడు మీకు మీరు పార్టి చేసుకోవడం మరిచిపోకండి.
- **మీ పరిధిని గుర్తించి వాటిని గౌరవించండి.**
  మీరు ఒక్కరే మరియు మీకు 24 గంటలు మాత్రమే సమయం ఉంది. దానికనుగుణంగా మీరు ప్రణాళిక సిద్ధంచేయండి. దేవుడు కూడా వారంలో ప్రతీది సృష్టించి తరువాత విశ్రాంతి తీసుకొన్నాడు. ఆయన మాదిరిని అనుసరించండి. పనుల కొరకు మరియు విశ్రాంతి కొరకు కూడా ప్రణాళిక చేసుకోండి.